# As It was in the Days of Noah

# నోవహు దినములలో ఉండినట్లుగానే ఉండును

మత్తయి సువార్త 24:37-39. నోవహు దినములు ఏలగుండెనో మనుష్య కుమారుని రాకడయును అలాగే ఉండును. జలప్రళయమునకు ముందటి దినములలో నోవహు ఓడలోనికి వెళ్లిన దినము వరకు వారు తినుచు త్రాగుచు పెండ్లి చేసికొనుచు పెండ్లికిచ్చుచు నుండి జలప్రళయమున వచ్చి అందరిని కొట్టుకొనిపోవు వరకు ఎరుగకపోయిరి. అలాగునే మనుష్య కుమారుని రాకడ ఉండును.

ప్రభువైన యేసుక్రీస్తు రాకడకు ముందు నోవహు దినములను స్పదృష్ఠంగా బోధించినాడు. నోవహు దినములు రోజులల్లో ప్రజలు ఎలా జీవించారో వారి జీవన విధానం ఎలా ఉందో వారు ఎలాంటి పాపములల్లో జీవించారో మనకు గుర్తుకు చేస్తున్నాడు. సాతానుడు ఎల్లప్పుడు కేవలం వాడు పాపం చేయువాడు. వాడు ఎల్లప్పుడు పాపపు కన్నుల ద్వారా వాడు దాడి చేస్తాడు మరియు గర్వం ద్వారా జీవితంలో ఎక్కువగా హాని చేస్తాడు. అపవాది యొక్క ఆయుధములు మూడు అవి 1) డబ్బు 2) స్త్రీ 3) గర్వం లేక గొప్పపేరు.

మనలోని 5 జ్ఞానేంద్రియముల ద్వారా అపవాది శరీరంలో ప్రవేశించి మన యొక్క ఆత్మకు దేవుని వాక్యాన్ని దూరపరుస్తాడు. కాని విశ్వాసమనే ఆరవ జ్ఞానేంద్రియం ద్వారా ఆత్మ ద్వారా తిరిగి దేవునిలో జన్మించడం ద్వారా మనం దేవుని పరిశుద్ధతలో ఉంటాము. దేవుని యొక ప్రణాళికలో భూమి మీద అన్నిటిని సృజించినాడు ఆదికాండము 1:11. దేవుడు గడ్డిని విత్తనములిచ్చు చెట్లను భూమి మీద తమతమ జాతి ప్రకారము తమలో విత్తనములు గల ఫలమిచ్చు ఫల వృక్షములను మొలిపించుగాకని పలుకగా ఆ ప్రకారమాయెను. దేవుడు చేసిన చెట్లను చెట్ల ఫలములను అపవాది సంకరం నేడు చేస్తున్నాడు. 1యోహాను3:8-12



అలాగే దేవుని కుమారులను శరీరకరమైన ఆశల ద్వారా అపవాది సర్పం ద్వారా దేవుని కుమారులను శరీర కార్యముల ద్వారా దేవుని యొక్క ఆదాం సంతానమును అపవాది కలిపి సర్ప సంతానానికి నాంది పలికినాడు. అప్పటి నుండి లోకంలో అపవాది యొక్క జ్ఞానం వారి యొక్క కార్యములు లోకంలో ప్రవేశించినాయి. నోవహు కాలంలో జ్ఞానం పెరిగిన రీతిగా మనం జీవిస్తూ నేటి దినములలో అపవాది జ్ఞానం ప్రభలుతుంది.

ఈ దినములల్లా అపవాది వాని యొక్క జ్ఞానమును శరీర కార్యముల ద్వారా వాటిపైన ఆధారం చేసుకొని వాడు తన యొక్క రాజ్యమును కట్టుచున్నాడు. కాని దేవుడు శరీర కార్యములకు వివాహం అనే క్రమమును అనుగ్రహించాడు. అది దేవుని యొక్క చిత్తం అయివున్నది. కాని నేటి దినములలో సినిమాలల్లో మరియు టి.వి.లల్లో స్త్రీల యొక్క ఫ్యాషన్ షోలల్లో వీటిని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. స్త్రీలకు స్వసంత్రం వారికి చదువు, ఉద్యోగాలు, డబ్బు, అధికార హోదా మొదలగునవి దేవుని వాక్యానికి వ్యతిరేకం. ఆత్మకు శరీరమునకు పోరాటం రోమా 8:5-9. శరీరానుసారులు శరీర విషయముల మీద మనసు ఉంచుదురు. ఆత్మానుసారులు ఆత్మ విషయముల మీద మనసు ఉంచుదురు. శరీరానుసారమైన మనస్సు మరణం, ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునై యున్నవి. ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైనది. అది దేవుడి ధర్మశాస్త్రముకు ఎంతమాత్రము లోబడనేరదు. కాగా శరీర స్వభావము గలవారు దేవుని సంతోషపరచెదరు. దేవుని ఆత్మ నీలో నివసించిన యెడల మీరు ఆత్మ స్వభావము గలవారే కానీ, శరీరస్వభావం గలవారు కారు. ఎవడైనను క్రీస్తు ఆత్మ లేనివాడైతే వాడు ఆయన వాడు కాదు.

ఆదికాండం 2:25 ఆదాము అవ్వలు పడిపోవడానికి ముందు వారు దిగంబరులుగా ఉన్నారు. కాని వారికి ఆ విషయం తెలియదు. ఎందుకనగా వారు దేవుని యొక్క పరిశుద్ధాత్మతో నింపబడి కప్పబడియున్నారు. అందుకని

వారు సిగ్గు ఎరుగక ఉన్నారు. కానీ ఎప్పుడయితే దేవుని వాక్య విశ్వాసని దేవుని ఆజ్ఞను అతిక్రమించారు దేవుని ఆత్మ వారిని వదిలి వారిలో సిగ్గు, పాపం ప్రవేశించాయి. అప్పుడు దేవుడు వారిని పిలువగా వారు భయంతో సిగ్గుపడి చెట్ల చాటుకు దాగుకున్నారు. అప్పుడు ఆదాం అవ్వలతో దేవుడు అన్నాడు. మీరు దిగంబరులని మీకు తెలియజేసినవాడు ఎవడు. నేను నీకు ఆజ్ఞాపించి తినవద్దన్న పండును నీవు తిన్నావా? అప్పుడు ఆదాము సిగ్గుపడ్డాడు.

మంచి చెడు వృక్ష ఫలం అపవాదికి సాదృషంగా ఉంది. జీవవృక్షం దేవుని యొక్క నిత్యజీవమునకు సాదృషంగా ఉంది. వారు ఆపిల్ పండు తినలేదు కాని ఫలములు అనగా క్రియలు శారీరక క్రియలు తిన్నారు. అపవాది అకాలానికి ఇవ్వబడిన దేవుని ప్రత్యక్షపరచబడిన వాక్యమునకు వాడు వ్యతిరేకంగా పనిచేసినాడు. 2కొరింథి 11:2-3, యోహాను 8:44, 1తిమోతి 2:14 మరియు ఆదాము మోసపరచబడలేదు కాని స్త్రీ మోస పరచబడి అపరాదములో పడెను.

సర్పం ద్వారా అవ్వ శోధనలకు గురి అయి జీవితంలో గర్భం ధరించింది. అపవాది అవ్వను శోధించి సర్పాన్ని ఆకర్షించి మనిషి పోలికలా ఉన్న సర్పాన్ని మోసం చేసి అవ్వ ద్వారా దేవుని వాక్యం జీవం ఆజ్ఞ అతిక్రమించేలాగా చేసింది అపవాది. అవ్వ నేత్ర ఆశ మరియు శరీర ఆశతో సర్పంతో రహస్య పాపము చేసి తన భర్త అయిన ఆదామునకు కూడా ఎలా మనం ఫలించి అభివృద్ధి పొందాలో నేర్పింది. సర్పం తన సాతానుని యొక్క ఉద్దేశ్యాన్ని భూమిలో నింపింది. అందుకనే యేసుక్రీస్తులవారు సర్పసంతానమా అని సంభోదించాడు. అవ్వ సర్పంతో వ్యభిచారం చేసింది.

ఆదాము మోసగించబడలేదు. ఎందుకనగా అతడు దేవుని యొక్క పలుకబడిన మాటయైయున్నాడు లూకా సువార్త 3:38, 8:11. అవ్వ దేవుని నిజమైన సృష్టి కాదు. ఆదాములో నుండి తీయబడిన ప్రత్యుత్పత్తి అయి వున్నది. దేవుడు ఈ యొక్క సృష్టిని చేసి 100 సం.లు అయిన తర్వాత ఆదాములో



నుండి అవ్వను చేసినాడు. ఆమె మోసగించబడి, మోసగించుటకు సృష్టించబడినది. స్త్రీలు అందంగా సృష్టించబడినారు. వారు ఎక్కువగా వాక్యానికి విరోధంగా ఉంటారు. అవ్వ అనగా జీవము గల ప్రతివానికి తల్లిగా ఉంటుంది. అవ్వ కయీను మరియు హేబేలునకు తల్లిగా ఉంది. కాని ఆదాము కయీనుకు తండ్రి లేడు. అవ్వ అపవాదికి ఒక పాత్రలా ఉపయోగపడింది. అవి నోవహు కాలం నుండి నేటివరకు సంక్రమించిన సర్ప సంతానం.

అప్పుడు దేవుడు - ఆదికాండం 6:13 దేవుడు నోవహుతో సమస్త శరీరుల మూలముగా భూమి బలాత్కారముతో నిండియున్నది. గనుక నా సన్నిధిని వారి అంతం వచ్చియున్నది. ఇదిగో వారిని భూమితో కూడా నాశనం చేయుదును. పాపమును బట్టి దేవుడు భూమి మీద ఉన్నా సమస్త జీవరాసులను చనిపోవాలని దేవుడు నిర్ణయించాడు. అవ్వ ఆజ్ఞ అతిక్రమం ద్వారా పాపం వచ్చింది పాపం వలన వచ్చు జీతం మరణం. అందుకని నోవహు కాలంలో ఈ యొక్క సృష్టికి అంతం వచ్చింది. అవ్వ నుండి పాపం వచ్చింది ఇప్పటి కాలంలో దేవుని సంఘము లోని రోమన్ క్యాథలిక్ చర్చ్ ద్వారా అపవాది తన యొక్క జ్ఞానమును విస్తరిస్తున్నాడు. మంచి చెడు తెలివినిచ్చు వృక్షములను నేను సంఘ శాఖల ద్వారా ఆత్మీయ మరణమును విస్తారిస్తున్నడు. అవ్వ చేసిన వ్యభిచారం ద్వారా 2కొరింథియులకు 11:1-3, ప్రకటన 17:5 రెండవ అవ్వ రోమన్ క్యాథలిక్ చర్చ్. దేవుని అగ్నికి అప్పగించబడుతుంది ప్రకటన గ్రంథం 2:20-23.

ప్రభువైన యేసు చెప్పినాడు. నోవహు దినములలో జరిగినట్లుగా జరుగునని బోధించాడు. అంత్యకాలం ఆరంభమైనది. ప్రజలు వారివారి మంతంలో లేక సంఘ సిద్ధాంతంలో ప్రావీణ్యులు, నిష్టలు అయినారు. కాని ఇది దేవుని యొక్క ప్రత్యక్షపరచబడిన వాక్యానికి విరోధమై ఉన్నది. మొదట అవ్వ మూర్ఖుడైన కయీనుకు జన్మనిచ్చింది. రెండవ అవ్వ రోమన్ క్యాథలిక్ చర్చ్ సంఘాలకు జన్మనిచ్చింది. దేవుని వాక్యాన్ని లోకానికి కల్పిత సిద్ధాంతాలకు

CRM మిశ్రమంగా మార్చింది దేవుని వాక్యాన్ని లూకా 8:11, యోహాను 6:63.

మరి ఒక్కసారి దేవుడు తన వాక్య వధువును ఆత్మీయంగా మరియు భౌతికంగా ఆశీర్వదిస్తున్నాడు. మరి ఒకసారి ప్రజలు చివరి దినములల్లో దిగంబరులు వాక్య ప్రత్యక్షత లేనివారు ఆత్మకు యేసుక్రీస్తు రక్తమును గుర్తుగా ఉంచనివారు. కాని నేటి లవొది సంఘ ప్రకటన 3:14-22 లవొదికయలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము. ఆమెన్ అనువాడును నమ్మకమైన సత్యసాక్షియు దేవుని సృష్టికి ఆదియునైనవాడు చెప్ప సంగతులేవనగా నీ క్రియలు నేనెరుగుదును, నీవు చల్లగానైనను, వెచ్చగానైనను లేవు. నీవు చల్లగానైనను వెచ్చగానైనను ఉండిన మేలు నీవు వెచ్చగానైనను, చల్లగానైనను ఉండక, నులివెచ్చనగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోట నుండి ఉమ్మివేయనుద్దేశించుచున్నాను. నీవు దౌర్భాగ్యుడవును దిక్కుమాలిన వాడవును దరిద్రుడవును గ్రుడ్డివాడవును, దిగంబరుడవునై యున్నావని యెరుగక నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను. నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు. నీవు ధనవృద్ధి చేసికొనునట్లు అగ్నిలో పటము వేయబడిన బంగారమును నీ దిసమెల సిగ్గు కనబడకుండునట్లు ధరించుకొనుటకు తెల్లని వస్త్రములను, నీకు దృష్టికలుగునట్లు నీ కన్నులకు కాటుకను నాయొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను. నేను ప్రేమించువారినందరిని గద్దించి శిక్షించుచున్నాను. గనుక నీవు ఆసక్తి కలిగి మారుమనస్సు పొందుము. ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడా అతడును భోజనము చేయుదుము. నేను జయించి నా తండ్రితో కూడా ఆయన సింహాసనము నందు కూర్చుండియున్న ప్రకారము జయించువానిని నాతో కూడా నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను. సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినును గాక!



ఇప్పుడు ఈ యొక్క అంత్యదినములలో ప్రజలు ఎంత దిగజారినిస్థితిలో ఉన్నారంటే దేవునికి ఆత్మ నడిపింపునకు చాలా దూరం ఉన్నారు. హృదయంలో దేవుని భయం లేకుండా పైకి భక్తిగలిగిన వారిగా ఉండి దానికి శక్తిని ఎరుగని ప్రజలుగా ఉన్నారు. నీవు అలాగున ఉన్నావా? ఉంటే ఇప్పుడే నీ హృదయం దేవునికి సమర్పించి దేవుని వాక్యం కొరకు జీవించు, బ్రతుకు నడుపు. ఆయన వాక్య సంపూర్ణతలోకి మార్పు చెందు. అయినను నోవహు దినములలో ప్రజలు ఆత్మీయ భ్రష్టత్వంలో దేవుని వాక్య ప్రత్యక్షతకు వ్యతిరేకంగా నడిచి దేవుని ఉగ్రతకు పాత్రులయినారు.

ఆదికాండము 6:1-13 నరులు భూమి మీద విస్తరించనారంభించిన తరువాత కుమార్తెలు వారికి పుట్టినప్పుడు దేవుని కుమారులు నరుల కుమార్తెలు చక్కనివారని చూచి వారందరిలో తమకు మనస్సుకు నచ్చిన స్త్రీలను వివాహం చేసికొనిరి. అప్పుడు యెహోవా నా ఆత్మ నరులతో ఎల్లప్పుడు వాదించదు. వారు తమ అక్రమ విషయములో నరయాత్రులై యున్నారు. అయినను వారి దినములు నూట ఇరువది యేండ్లగున నేను ఆ దినములలో నెఫీలులను వారు భూమి మీద నుండిరి తరువాతను ఉండిరి దేవుని కుమారులు నరుల కుమార్తెలతో పోయినప్పుడు వారికి పిల్లలును కనిరి. పూర్వం కాలమందు పేరు పొందిన శూరులు వేరే నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు వారి హృదయము యొక్క తలంపులలో ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను. అప్పుడు యెహోవా నేను సృజించిన నరులను నరులతో కూడా జంతువులను పురుగులను ఆకాశ పక్ష్యాదులను భూమి మీద నుండకుండా తుడిచివేయుదును. ఏలయనగా నేను వారిని సృష్టించినందుకు సంతాపు నొందియున్నాననెను. అయితే నోవహు యెహోవా దృష్టియందు కృప పొందినవాడాయెను.

నోవహు వంశావలి యిదే నోవహు నీతిపరుడను తన తరములో నిందారహితుడునై యుండెను. నోవహు దేవునితో కూడా నడచినవాడు షేము, హాము, యాపెతిను ముగ్గురు కుమారులు. నోవహు కనెను భూలోకము దేవుని సన్నిధిని చెడిపోయియుండెను. భూలోకము బలాత్కారముతో నిండియుండెను. దేవుడు భూలోకమును చూచినప్పుడు అది చెడిపోయి ఉండెను. భూమిమీద సమస్త శరీరులు తమ మార్గమును చెరిపి వేసుకొనియుండిరి. దేవుడు నోవహుతో సమస్త శరీరుల మూలముగా భూమి బలాత్కారముతో నిండియున్నది. ఇదిగో వారిని భూమితో కూడా నాశనము చేయుదును. మత్తయి 24:37 నోవహు దినములు ఎలాగుండునో మనుష్య కుమారుని రాకడయును అలాగే ఉండును.

2తిమోతి 3:1-4 అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలిసికొనుము. ఎలాగనగా మనుష్యులు స్వార్థప్రియులు ధనాపేక్షలు బింకములాడువారు అహంకారులు దూషకులు తల్లిదండ్రులకు అవిధేయులు కృతజ్ఞత లేనివారు. అపవిత్రులు అనురాగరహితులు అదిద్వేషులు, అపవాదకులు అజీతేంద్రీయులు క్రూరులు సజ్జన ద్వేషులు ద్రోహులు మూర్ఖులు గర్వాందులు దేవునికంటే సుఖానుభవను నెక్కువగా ప్రేమించువారును పైకి భక్తిగల వారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించని వారునైయుందురు ఇట్టి వారికి విముఖడవై యుండుము.

పరిశుద్ధ బైబిల్ గ్రంథములో బోధించినట్లే నేటి సమాజంలో ప్రపంచంలో అవే జరుగుచున్నవి. మనుష్యుల మధ్య దేవుని ప్రేమ కరిగిపోయి ఆ ప్రేమ స్థానములో డబ్బు స్వార్థం అహంకారం కక్షలు కోపంతో మానవ ఆత్మీయ సంబంధములను కాలరాస్తున్నారు. అపవాది ఈ యొక్క అంత్యదినములని ఎరిగి వాని యొక్క శక్తియుక్తులను మొత్తం ప్రయోగిస్తున్నాడు. దేవుని వాక్యప్రకారం చివరికి ఏర్పరచబడినవారిని సహితము సాతాను మోసపరుస్తాడు. ఎందుకనగా అపవాదికి చివరి అంత్యదినములు దేవుడు త్వరలో వస్తాడు అని తెలుసు గాని



ఏ దినమో ఏ ఘడియో దేవుడు వస్తాడో వానికి తెలియదు. అందుకని యేసుక్రీస్తుల వారు ఆ దినమైనను, ఆ ఘడియైనను నీకు తెలియదు గనుక మెలకువగా ఉండి ప్రార్థించమన్నాడు. ప్రతి దినం వాక్య ధ్యానము మోకాళ్ళపై ప్రార్థన ఆత్మ జీవితం ఆత్మఫలములు ఆత్మవరములు ముఖ్యంగా సర్వసత్యమైన దేవుని వాక్యం యొక్క పరిపూర్ణ ప్రత్యక్షతను కలిగి జీవించాలి.

యేసుక్రీస్తు శిలువ మరణం ద్వారా దేవుడి యొక్క వధువు ఆయన చేత ఏర్పరచబడినారు. జగత్తు పునాది వేయబడక మునుపే లోకపునాదులు నిర్ణయించబడక మునుపే దేవుడు వధువును ఏర్పరచుకున్నాడు. వారి గూర్చియే లోకమునకు వచ్చి మరణించి తిరిగి లేచి నేనుండు స్థలములా మీరు కూడా ఉండులాగునా మరల వచ్చి నేను మిమ్మును తీసుకొని పోవుదుననెను. అందుకని దేవుడు తనయొక్క వాక్య వధువుకు సర్వ వాక్య పరిపూర్ణ ప్రత్యక్షతను ఇచ్చాడు. ఇస్తున్నాడు. దేవునికి మహిమ ఎఫెసీయులకు 1:10-12.

సంకల్పమును బట్టి ఆయన పరలోకములో ఉన్నావే గాని, భూమిమీద ఉన్నావే గాని సమస్తమును క్రీస్తు నందు ఏకముగా సమకూర్చవలెనని తనలో తాను నిర్ణయించుకొనెను మరియు క్రీస్తు నందు ముందుగా నిరీక్షించిన మనము తన మహిమకు కీర్తికలుగజేయవలెనని, దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమును బట్టి మనలను ముందుగా నిర్ణయించి ఆయన యందు స్వాస్థ్యముగా ఏర్పరచెను. ఆయన తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయము చొప్పున సమస్త కార్యములను జరిగించుచున్నాడు.

దేవుని యొక్క వాక్యమే మనకు శక్తి బలము ఆరోగ్యము ఆత్మీయ విషయములల్లో మనకు ప్రేరేపన నోవహును దేవుడు పిలిచిన తరువాత ఆయనతో ఒక నిబంధన చేసినాడు. అది ఏమిటనగా నోవహు నీవు ఒక ఓడను చేసుకొని నీవు మరియు నీ యొక్క కుటుంబ సభ్యులు సమస్త జీవరాసులును అందులోనికి ప్రవేశించండి. నేను భూమిని నీరుతో ముంచి సమస్త జీవరాసులను

అంతమొందించెదననెను. అలాగే నోవహు ఒక ఓడను చేసి అందరికి అందులో ఓడలో ప్రవేశించండని దేవుని యొక్క వాక్యమును ప్రజలకు బోధించినాడు కాని ఎవరు ఓడలోనికి రాలేదు. కారణం వారి యొక్క పాపం వారి ఆశలు ధనం ఆస్తులు, భూములు, బంగారం, వెండి మొదలైనవి. వారిని ఓడలోనికి రాకుండా చేసినవి. ప్రియ సహోదరుడా సహోదరి నిన్ను క్రీస్తు యేసు అనే ఓడలోనికి రాకుండా ఏ పాపం అడ్డుకుంటుంది. శరీర కార్యములైన నేత్ర ఆశ శరీర ఆశ జీవపు దంభము ఇవి లౌకికకార్యములు సిద్ధాంతములు ఆచారములు సంఘశాఖలను వదిలి నేటికాలానికి ఇవ్వబడి నోవహు ఓడ అనే దేవుని యొక్క వాక్య వర్తమానంలోనికి వస్తావ దేవునికి నీ హృదయం జీవితం ఇస్తావా ఇదే అనుకూల సమయం.

నోవహు ధైర్యంగా దేవుని వాక్యాన్ని ప్రకటించాడు. నీవు కూడా ధైర్యంగా వర్తమానం గూర్చి ధైర్యంగా నిలబడు ప్రకటించు, జీవించు 2తిమోతికి 3:16. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పరిపూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును నీతియందు శిక్ష వేయుటకును ప్రయోజనకరమైయున్నది. లూకా 17:26-27 నోవహు దినములలో జరిగినటు మనుష్య కుమారుని దినములోను జరుగు నోవహు ఓడలోనికి వెళ్ళిన దినము వరకు జనులు తినుచు త్రాగుచూ పెండ్లాడుచు, పెండ్లికియ్యబడుచు నుండిరి అంతలో జలప్రళయము వచ్చి వారినందరిని నాశనం చేసెను. ఆయొక్క దినములలో జరిగినట్లు నేడు జరుగుచున్నవి సమాజంలో విచ్చలవిడి సౌకర్యాలు నేటి సమాజంలో ప్రజలు పొందియున్నారు. పురుషులు, పురుషులను వివాహం ఆడడం మరియు స్త్రీలుస్త్రీలు వివాహం చేసుకోవడం ప్రభుత్వం వీరికి చట్టబద్ధం కల్గించటం ఎప్పుడు లేనంతగా క్రూరత్వం హింస, హత్యలు పెరిగిపోవడం నోవహు దినములకు సదృషముగా ఉన్నవి. కయీను సంతానం సర్ప సంతానం భూమిని నిండుకొని సమస్త



పాపమునకు కారణమైనవి. కాని మన రక్త సంబంధీకుడైన విమోచకుడైన యేసుక్రీస్తుల వారు మన గురించి రక్తం కార్చి తన యొక్క రక్తపు గుర్తును మనకు ఇచ్చి మనల్ని విమోచించాడు.

ఈ రోజులు కూడా నోవహు దినములు ఉండినట్లే ఈ యొక్క దినములు ఉన్నాయి. అంత్య దినములల్లో స్త్రీకి స్వేచ్ఛ స్వాతంత్ర్యం విపరీతమై అందాల పోటీలు శరీరానికి రంగులు అనేకరకాలైన పాపములు స్త్రీ ద్వారా వస్తాయి, విస్తరిస్తాయి.

నోవహు దినములలో కేవలం ఒక నోవహు వారి యొక్క కుటుంబ సభ్యులైన వారు మాత్రమే నీతిమంతులుగా దేవుని చేత కృప బోధించినవారుగా ఉన్నారు. ఈయన కాలంలో ఒక్కడే నీతిమంతుడు అందుకని దేవుడు నోవహు నీవును నీ యొక్క కుటుంబ సభ్యులను ఓడలా ప్రవేశించండని చెప్పినాడు. నోవహు 120 సంవత్సరములు దేవుని వాక్యాన్ని ప్రకటించాడు ఆదికాండం 5:32, 6:3 7:6).

యేసుక్రీస్తు తన యొక్క రాకడకు ముందు నోవహు దినములు ఉండినట్లుగా ఉండును అన్నాడు. దేవుడు మొదటగా నోవహు కాలంలో నీటితో భూమిని శుద్ధి చేశాడు. రెండవదిగా యేసుక్రీస్తు పవిత్రమైన గొఱ్ఱెపిల్ల రక్తమును కార్చి పవిత్రపరిచాడు. చివరిది మూడవదిగా భూమిని అగ్ని గంధకములతో కాల్చివేయబోతున్నాడు. మూడవ ప్రపంచ యుద్ధం ద్వారా అగ్నిగంధకములతో భూమిని దేవుడు పవిత్రపరిచి వెయ్యి సంవత్సరములు ఈభూమిపై తనయొక్క రాజ్యంలో మనల్ని పరిపాలిస్తాడు. నోవహుతో ప్రజలు అన్నారు అయ్యో నోవహు వాతావరణ శాఖ ఏమి తుఫాను హెచ్చరికలు వాయుగుండం హెచ్చరికలు చేయలేదు. వర్షపాతం హెచ్చరికలు చేయలేదు. కాని నీవు మాత్రం దేవుడే ఆకాశం నుండి వర్షం కురిపించి భూమిని నాశనం చేస్తున్నాడు. అందరు మరణిస్తారు.

అందుకని ఓడలోనికి వెళ్లండని చెప్పుచున్నావు ఎందుకని? నీకేమయినా పిచ్చి ఉందా ఎందుకిలా మనుష్యులను ఇబ్బందిపడుతున్నావు అని నోవహును ప్రజలు హేళనగా చేసి దేవుని వాక్యాన్ని నమ్మలేదు. ఆ కాలానికి ఇవ్వబడిన వర్తమానం ఓడలో ప్రవేశించడం వర్తమానికుడు అనగా దేవుని యొక్క ప్రవక్త. ఈ లోకానికి వర్తమానం వాక్య వధువు సంఘం ఎత్తబడుట. వర్తమానికుడు విలియం బ్రెన్హాం గారు దేవునికి మహిమ ఘనత ప్రవచనం కలుగును గాక ఇప్పుడు మనం చూస్తున్న పిరమిడ్ల ఎంతో గొప్పగా నాణ్యతగా గట్టి పునాదులతో నిర్వచించబడినవి. అవి నేటికి వాటి నిర్మాణం ఎలా చేశారు మన యొక్క ఇంజనీర్లకు తెలియడం లేదు కాని పిరమిడ్లు దేవుని యొక్క వధువుకు సదృష్టమైయున్నది.

హనొకు దేవుని యొక్క వధువు సంఘానికి సాదృషమై ఉన్నాడు. నోవహు శ్రమల ద్వారా రక్షించబడిన వారికి సాదృషంగా ఉన్నాడు. హనొకు వలే దేవుని వాక్య వధువు మరణం చూడకుండా హనొకు వలే దేవుని రాకడలో ఎత్తబడుతుంది. ప్రభువైన యేసుక్రీస్తు లా వారికి ఘనత మహిమ కలుగును గాక ఆమెన్. దేవుడు ఎంత గొప్ప భాగ్యాన్నిస్తున్నాడు. తన యొక్క చివరి కాల వాక్యవధువు ఆదాము, అబ్రాహాము, ఇస్సాకు, మోషే, యేసేపు మొదలగు ప్రవక్తలకు లేని ధన్యతను మనకు దేవుడు ఉచితంగా తన కృప అనుగ్రహించి ఉన్నాడు. అదే నేటి వర్తమానం ఎత్తబడుట.

అంత్యదినములల్లో మానవుని హృదయం కేవలం చెడ్డదని దేవుడు చూచాడు. నోవహు కాలంలో కూడా ప్రజలు అలాగే వున్నారు. అందుకని దేవుని ఉగ్రత వారిపైకి వచ్చింది. ఆదికాండము 6:5, 11:13, 2తిమోతి 3:2-4, ప్రకటన 3:17.

దేవుని వ్యక్తిగతముగా ఆత్మతో సత్యముతో ఎవరు దేవుని ఆరాధిస్తారో వారు నిజమైన వాక్య ప్రత్యక్షత పొందుకుంటారు. దేవుడు ఎప్పుడు ఒక గుంపును



వాడుకొని గాని ఒక వ్యక్తి తన యొక్క వాక్య ప్రత్యక్షత ఇచ్చి వాడుకుంటాడు. ఈ యొక్క దినములల్లో నోవహు దినములల్లో ఏమి చేశారో ఏ విధంగా జరిగించారో ఈ చివరి దినములల్లో కూడా అలాగే చేస్తారు. ఎందుకనగా వారు దేవుని స్వరానికి విధేయులుగా కాలేదు. అందుకని వారు నీటి వరదలో మరణించినారు. నేటి దినములల్లో కూడా వాక్యాన్ని గ్రహించక లోకక్రియలల్లో ఉండి నశించిపోతున్నారు. వీరు ఎత్తబడుటలో ఉండకుండా విడువబడి మృగం యొక్క ముదును ధరిస్తారు. ప్రకటన గ్రంథము 13:8, 17:8. నోవహు దినములల్లో దేవుని మానవుని యొక్క స్వంత ఆలోచనలతో తెలివితో ఆరాధించి ఆత్మ ప్రత్యక్షత పొందుకోకుండా నీటిలో మునిగిపోయారు. వారికి ఎప్పుడు దేవుని వాక్యం దేవుని యొక్క ప్రవక్త గుర్తుకు వచ్చాడంటే వర్షపు నీరు వారి పీకల మీదికి లేక మేడ దగ్గరకు వచ్చినప్పుడు అప్పుడు దేవా మమ్మల్ని రక్షించుమని కేకలు వేసినారు. కాని వారికి తలుపులు వేయబడినవి. దేవుడు వారికిచ్చిన సమయం అయిపోయినది. ఎఫెసీ 5:15 మీరు సమయమును పోనీయక సద్వినియోగము చేసుకొనుచూ అజ్ఞానుల వలె కాక జ్ఞానుల వలె జీవించునట్లు జాగ్రత్తగా ఉండుడి. నేడు వాక్య వధువు ఎత్తబడిన తరువాత అప్పుడు బుద్ధి లేని కన్యకలు వచ్చి మాకు కూడా నూనె ఇవ్వండి అని అంటారు కాని అప్పటికే తలుపులు మూయబడినవి. నేడు నీ పరిస్థితి ఎలా ఉ ంది. ఇలా కాలానికి ఇవ్వబడిన ప్రవక్తను గుర్తించవా ప్రకటన గ్రంథం 10:7 మలాకి 4:5-6. ప్రవక్తను చేర్చుకొన్నవాడు ప్రవక్త యొక్క ఫలమును పొందును. నోవహు ఓడలోనికి వెళ్లి తన యొక్క కుటుంబాన్ని రక్షించుకున్నాడు. నేడు నీవు నీ కుటుంబం యేసుక్రీస్తు అను ఓడలోనికి వచ్చి రక్షణ పొందండి...

2పేతురు 3:1-10 ప్రియులారా! ఈ రెండవ పత్రిక మికిప్పుడు వ్రాయుచున్నాను. పరిశుద్ధ ప్రవక్తల చేత పూర్వమందు పలుకబడిన మాటలను ప్రభువైన రక్షకుడు మీ అపోస్తలుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞను మీరు జ్ఞాపకము చేసుకొనవలెనని విషయమును మీకు జ్ఞాపకము చేసి నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను. అంత్యదినములో అపహాసకులు అపహసించుచున్నవి. తమ స్వకీయ

దురాలోచనల చొప్పున నడుచుకొనుచు ఆయన రాకడను గురించిన వాగ్ధానము ఏమాయెను? పితరులు నిద్రించినది మొదలుకొని సమస్తమును సృష్టి ఆరంభముననున్నట్టే నిలిచియున్నదే అని చెప్పుదురని మొదట మీరు తెలుసుకొనవలెను. ఏలయనగా పూర్వము నుండి ఆకాశముండెననియు నీళ్ళలో నుండియు నీళ్ల వలన సమకూర్చబడిన భూమియు దేవుని వాక్యము వలన కలిగెననియు వారు బుద్ధిపూర్వకంగా మరుతురు. ఆ నీళ్ల వలన అప్పుడున్న లోకము నీటి వరదలో మునిగి నశించెను. అయితే ఇప్పుడు ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినము వరకు అగ్ని కొరకు నియమించబడినవై అదే వాక్యము వలన భద్రము చేయబడియున్నవి. ప్రియులారా! ఒక సంగతి మర్చిపోకుడి ఏలయనగా ప్రభువు దృష్టికి ఒక దినము వెయ్యి సంవత్సరముల వలె వెయ్యి సంవత్సరములు ఒక దినము వలె ఉన్నవి. కొందరు ఆలస్యమని ఎంచుకొనునట్లు ప్రభువు తన వాగ్ధానమును గురించి ఆలస్యము చేయువాడు కాదు. కానీ ఎవడును నశించవలెనని యిచ్ఛయింపగా అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడై యున్నాడు. అయితే ప్రభువు దినము దొంగ వచ్చునట్లు వచ్చును. ఆ దినమును ఆకాశమును మహా ధ్వనితో గతించిపోవును. పంచభూతములు మిక్కటమైన వేండ్రములతో లయమైపోవును. భూమియు దానిమీదున్న కృత్యములు కాలిపోవును.

దేవుని బిడ్డలారా వాక్యములో చెప్పబడిన రీతిగా ఇప్పుడు కొంతమంది దేవుని రాకడ ఆలస్యమని ఎంచుకొనుచున్నారు. అయితే వారనుకొనని ఘడియలో ప్రభువు మేఘముల మీద వచ్చును. ఆయనయందు విశ్వాసముంచినవారు రక్షించబడి లోక శిక్ష నుంచి అనగా నరకము నుంచి తప్పించబడుదురు. కానీ ప్రభువు అందరికి ఈరోజు వరకు కూడా అందరు మారుమనసు పొందాలని ప్రభువైన యేసుక్రీస్తు నామమున బాప్తీస్మము పొందాలని దేవుడు కోరుచున్నాడు. నాయొద్దకు వచ్చువారిని నేనే మాత్రము త్రోసివేయనంటున్నాడు. ఇదిగో దినమెల్ల



నీవైపు నా చేతులు చాచుచున్నాను అని అంటున్నాడు. ప్రయాసపడి భారం మోస్తున్న సమస్త జనులారా ! మీరు నాయొద్దకు రండి అని దేవుడు పిలుస్తున్నాడు. మీ సమస్త భారాన్ని నేను తొలగిస్తానంటున్నాడు. ఈ రోజు నీ భారాన్ని దేవుని పైన మోపు నీ ఉద్ధేశ్యములు అన్ని సఫలమవుతాయి. ఇదే రక్షణ దినము. ఇదే అనుకూల సమయము. వాక్యమును చేర్చుకో జీవితమును మార్చుకో. ఒకరోజు ఈ భూమి పంచభూతములు అగ్నిలో కాల్చబడబోతున్నాయి. ఆరోజు నుండి తప్పించబడాలంటే ఈ రోజే ప్రభువుయందు విశ్వాసం ఉంచు. వర్తమానమును నమ్ము. ఈ కాలానికి ఇవ్వబడిన వర్తమానమును వర్తమానికున్న నీ జీవితములో చేర్చుకో ప్రవక్తను నమ్మినవాడు ప్రవక్త ఫలము పొందును అని దేవుని వాక్యము సెలవిస్తున్నది. ప్రవక్త ద్వారా వచ్చిన వాక్య వర్తమానాన్ని నమ్మినపుడు మన జీవితంలో ఉగ్రత దినము నుండి తప్పించబడతాము.

ఉదాహరణకు ఒక బీదవానికి ఒక కిలో బంగారం దొరికింది. అతడు చాలా బీదవాడు అతనిది ఒక గుడిసె. అతనికి దొరికిన బంగారాన్ని అతడు ఉండే పూరిగుడిసెలో దాచుకున్నాడు. రాత్రి అయ్యింది. ఇంట్లో పడుకున్నాడు. ఆ పూరిగుడిసె ముందు అతను పెంచుకునే ఒక కుక్క ఉంది. ఇతనికి బంగారం దొరికిందన్న విషయం కొంతమంది తెలుసుకొని రాత్రివేళలో అతని ఇంటికి వెళ్లి అతని బంగారాన్ని దొంగిలించాలని అనుకున్నారు. ఒక ఐదుగురు వ్యక్తులు రాత్రివేళ అతని గుడిసె దగ్గరకు వచ్చారు. వచ్చిన వెంటనే అతని యింటి ముందు ఉన్న కుక్క ఆ ఐదుగురు వ్యక్తులను చూచి బాగా మొరిగింది. ఆ కుక్క మొరుగుడుకు ఐదుగురు పారిపోయారు. యజమాని కుక్క ఎందుకు మొరిగిందని గుడిసెలోనుండి బయటకు వచ్చి చూసాడు. ఎవరూ లేరు. మళ్లీ వెళ్లి పడుకున్నాడు. మళ్లీ కొద్దిసేపటికి మళ్లీ కుక్క అరిచింది. మళ్లీ ఐదుగురు పారిపోయారు. యజమాని బయటికి వచ్చి చూడగా ఎవరూ కనబడరు. మళ్లీ పడుకున్నాడు. ఐదుగురు వ్యక్తులను చూసి మూడవసారి మళ్లీ కుక్క మొరుగుతంది. వాళ్లు ఐదుగురు పారిపోతారు. యజమాని మళ్లీ బయటకు వస్తాడు. ఎవరూ ఉండరు.

అప్పుడు యజమాని ఈ కుక్క నా నిద్రను చెడగొడుతుంది, ఎవరూ లేకుండానే మొరుగుతుంది అని చెప్పి కర్ర తీసుకొని కుక్కను బలంగా కొట్టినపుడు కుక్క చనిపోతుంది. చనిపోయిన వెంటనే అతడు వెళ్లి పడుకుంటాడు. అపుడు ఐదుగురు దుండగులు వచ్చి గుడిసెలోనికి వెళ్లి గుడిసెలో నిద్రిస్తున్న అతన్ని పట్టుకొని కొట్టి చంపి బంగారాన్ని ఎత్తుకొనిపోతారు.

చూడండి! దేవుని బిడ్డలారా కుక్క నమ్మకంగా తన యజమానిని రక్షించాలనుకుంది. కానీ యజమాని దానిని క్షణికావేశంతో కుక్కను చంపి తన ప్రాణాన్ని పోగొట్టుకున్నాడు. ఈ రోజు దేవుడు కూడా నిన్ను అనేకవిధాలుగా పాపం నుండి, కీడు నుండి విడిపించుకో అని హెచ్చరిస్తున్నాడు. కానీ దేవుని స్వరాన్ని నేడు ఎంతమంది వింటున్నారు. ఈ రోజు నువ్వు వాక్యాన్ని వింటావా ఈ వాక్యము నా గురించే అని నీవు అనుకుంటావా? రక్షణలోనికి వస్తావు. దేవుడు ఎవరిని ఉద్దేశ్యపూర్వకంగా నరకంలోనికి నడిపించడు. ముందు హెచ్చరిస్తాడు. తరువాత తీర్పుతీరుస్తాడు. వాక్యవధువు ఈ రోజు వాక్యముతో తీర్పు తీర్చుకున్నది. ఇప్పుడ మనకు తీర్పు లేదు. ఎందుకనగా మనం ఏర్పరచుకొన్న దేవుని వధువు అయి వున్నాము. దేవుని సంహాసనం ప్రక్కకు ఉండి ఆయనను స్తుతిస్తూ సదాకాలము ఆయనతో కూడా ఉంటాము.

*****

# ...And a High Cloud Ring of Mystery




Hovering like a giant's smoke ring, a great cloud appeared at sunset over Flagstaff, Ariz. last Feb. 28 and set off a continuing scientific mystery. Watchers struck by the cloud's odd shape and huge size, took pictures, like these four, at different times and from widely scattered locations in the state. Dr. James McDonald, a meteorologist at the Institute of Atmospheric Physics in Tucson, has been accumulating the pictures. Using them as the basis for trigonometric calculation, he has made a startling discovery that the cloud was at least 26 miles high and 30 miles across. "It is higher and bigger," he says, "than a cloud should be." The circle was too high to be made by a jet plane, and so far as Dr. McDonald can determine there were no rockets, rocket planes or bombs being tested nearby that day. He hopes anyone else with pictures will lend them to him for he would like some more clues about the cloud 26 miles up - no water droplets exist at that height to make a cloud.



5:10 P.M., N.E. OF PRESCOTT



6:15 P.M., N. OF PHOENIX




6:30 P.M., W.N.W. OF WINSLOW



కల్వరి ప్రింటర్స్, రాధిక టాకీస్ దగ్గర, వరంగల్. 9908863631

# As It was in the Days of Noah



## నోవహు దినములలో ఉండినట్లుగానే ఉండును








WORD
BRIDE